**రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్రశిక్షా, ఆంధ్రప్రదేశ్ వారి కార్యావర్తనములు**

**ప్రస్తుతం: శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ఐ.ఎ.ఎస్.**

ఆర్.సి.నెం.SS-16021/8/2020-MIS SEC –SSA తేది: 17 -07-2020

**విషయం:** సమగ్రశిక్షా 'జగనన్న విద్యా కానుక' విద్యార్థులకు కిట్లను క్షేత్ర స్థాయిలో పంపిణీ కొరకు – సమగ్ర శిక్షా సీఎంవోలకు, మండల విద్యాశాఖాధికారులకు మార్గదర్శకాలు.

★★★

**నిర్దేశములు:** 1. ఆర్.సి.నెం.SS-16021/8/2020-MIS SEC –SSA తేది: 16-07-2020

**ఆదేశములు:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2020- 21 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతోన్న అందరు విద్యార్థులకు సమగ్రశిక్షా ఆధ్వర్యంలో **'జగనన్న విద్యా కానుక'** పేరుతో మండల రిసోర్సు కేంద్రాలకు స్టూడెంట్ కిట్లను సరఫరా – విషయం – గురించి.

**నోటు పుస్తకాలకు సంబంధించి:**

2. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు నోటు పుస్తకాలు ఇవ్వడం జరుగుతుంది. అయితే ఒక్కో విద్యార్థికి ఒక్కో సెట్ గా తరగతులవారీగా నోటు పుస్తకాలు ఇవ్వాలి. సెట్ల వారీగా చేయాల్సిన బాధ్యత సప్లయిరుదే. సెట్లుగా చేసిన తర్వాతే వాటిని లాగిన్లో నమోదు చేయాలి.

3. 'జగనన్న విద్యా కానుక' కిట్లకు సంబంధించిన సరుకు లోడులు ఇప్పటికే రాష్ట్రంలోని మండల రిసోర్సు కేంద్రాలకు చేర్చడం జరుగుతుంది. ఇప్పటికే చాలా మండలాల రిసోర్సు కేంద్రాలకు చేరిన నోటు పుస్తకాల సెట్లను ఏర్పాటు చేయడానికి సప్లయిర్సుకు చెందిన సిబ్బంది హాజరవుతారు. వారికి సహకరించాలి.

4. ఇందులో భాగంగా సప్లయిర్స్ నుంచి మండల రిసోర్సు కార్యాలయాలకు నేరుగా సరుకు అందుతుంది.

5. సరుకు లోడు మండలానికి వచ్చేముందు సప్లయిర్స్ సంబంధిత సీఎంవో, మండల విద్యాశాఖాధికారికి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తారు.

6. శనివారం నుంచి వచ్చే సరుకులోడులో నోటు పుస్తకాలు సెట్ల రూపంలో ఉంటేనే తీసుకోవాలి. లేదా అక్కడికి వచ్చిన తర్వాత సదరు సప్లయిరే వాటిని సెట్లుగా తయారు చేయించినా ఫర్వాలేదు. ఆ బాధ్యత పూర్తిగా సప్లయిరుదే.

7. ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏంటంటే ఆ సెట్లను ప్రతి తరగతికి అనుగుణంగా విద్యార్థులకు అవసరమైనటువంటి ప్రత్యేక ప్యాక్ రూపంలో తయారు చేయాలి.

8. ఆ ప్యాక్ తయారు చేసిన తర్వాత మాత్రమే సప్లయిర్స్ ఇచ్చే చలానాలో మండల విద్యాశాఖాధికారులు సంతకం చేసి కార్యాలయ ముద్ర వేయాలి. తర్వాత ఆ చలానా రాష్ట్ర కార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుంది.

9. అందుకున్న వివిధ సరుకులకు సంబంధించిన వివరాలను మండల విద్యాశాఖాధికారులు వారి లాగిన్ ద్వారా నమోదు చేయవలసి ఉంటుంది.

**లాగిన్లలో నమోదు:**

10. 'జగనన్న విద్యాకానుక' స్టూడెంట్ కిట్ల పంపిణి వివరాల నమోదు మొత్తం schooledu.ap.gov.in**లో** గల **'స్టూడెంట్ సర్వీసెస్' విభాగంలో ఇచ్చిన లాగిన్ల సహాయంతో పొందుపరచగలరు. వివరాలను** https://cse.ap.gov.in/DSENEW/ **లేదా** https://ssa.ap.gov.in/SSA/ **వెబ్ సైట్ల నందు పొందుపరచవచ్చు. దీనికి సంబంధించినటువంటి సూచనలు, సలహాలను అదే లాగిన్లలో పొందుపరచడమైనది.**

11. సరుకులో డ్యామేజ్ వంటివి ఉన్నట్లయితే వెంటనే గుర్తిస్తే, వచ్చిన సరుకు లోడులోనే తిరిగి పంపవచ్చు. తర్వాత గమనించినట్లయితే లాగిన్లో గల ప్రత్యేక కాలమ్ లో పొందుపరచాలి.

12. సీఎంవోలకు, మండల విద్యాశాఖాధికారులకు ఎలాంటి సందేహాలైన వస్తే నివృత్తి కోసం రాష్ట్ర కార్యాలయ సిబ్బంది డా. ఎస్.వి.లక్ష్మణరావు (70320 91512), శ్రీ డి.సాయి తరుణ్ (995 995 0183), శ్రీ జి.ప్రసాద్ రెడ్డి (96769 96528)లను సంప్రదించాలి.

రాష్ట్రంలోని అందరూ జిల్లా విద్యాశాఖాధికారులు, సమగ్రశిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో- ఆర్డినేటర్లు పూర్తి శ్రద్ధతో పై ఆదేశాలను అత్యంత జాగరూకతతో అమలు చేయవలసిందిగా ఇందుమూలంగా ఆదేశించడమైనది.

17/07/20

అదనపు రాష్ట్ర పథక సంచాలకులు,
సమగ్రశిక్షా

1. అందరు జిల్లా విద్యాశాఖాధికారులకు
2. అందరు సమగ్ర శిక్షా అదనపు కో- ఆర్డినేటర్లకు
3. పాఠశాల విద్యాశాఖ కమీషనరు వారికి
4. దీని ప్రతిని ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ వారి సమాచారం నిమిత్తం సమర్పించనైనది.
5. గౌరవనీయ పాఠశాల విద్యాశాఖామాత్యుల కార్యాలయంలో ప్రత్యేకాధికారి వారికి.